వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం 25 మే 2023



## కుక్కల శస్త్ర చికిత్స కేంద్రాన్ని తనిఖీ చేసిన కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా.

వరంగల్ (వాయిస్ టుడే) బుధవారం బల్దియా పరిధి 1వ డివిజన్ హాసన్ పర్తి వద్ద బల్దియా నిర్వహిస్తున్న కుక్కల శస్త్ర చికిత్స కేంద్రాన్ని కమిషనర్ ఆకస్మికం గా తనిఖీ చేసి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా శస్త్ర చికిత్స థియేటర్ లో కొనసాగుతున్న కుక్కల ఆపరేషన్ తీరు ను కమిషనర్ పరిశీలించారు. వీధి కుక్కల బెడద ను నియంత్రించడానికి ప్రతిరోజు 30 కుక్కలకు సంతానం కలుగకుండ శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరుగుతుందని, మరిన్ని శస్త్ర చికిత్సలను పెంచుటకు చర్యలు చేపట్టాలని, దీని వల్ల నిర్దిష్ట సమయంలోనే వీధి కుక్కల పుట్టుకను తక్కువ సమయం లోనే నియంత్రించవచ్చని అన్నారు.ఆయా ప్రభావిత ప్రాంతాల్లో ప్రణాళిక బద్దంగా కుక్కలను పెట్టాలని అన్నారు.ఈ సందర్భంగా బోనులో గల కుక్కల ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి అదనపు కమిషనర్ అనిస్ ఉర్ రషీద్, సీఎంహెచ్ఓ డా. రాజేష్, వెటర్నరీ డాక్టర్ గోపాల్ రావు, శస్త్ర చికిత్స నిపుణులు డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## దాన్యం మక్కలు రోడ్డుపైన ఆరబోయడం ద్వారా పొంచి ఉన్న ప్రమాదం



మొగిలిచర్ల (వాయిస్ టుడే) రైతులు తమ పండించిన పంటను మొక్కజొన్నలు గాని దాన్యం కానీ రోడ్డుపైన మొగిలిచర్ల నుండి మొదలుకొని ముస్తాల పెల్లి క్రాస్ అక్కంపేట సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు ఆరబోయడం ద్వారా ప్రమాదం పొంచి ఉందని గమనించాలి గతంలో మనం చూస్తే ఒక తండ్రి కొడుకులు ద్విచక్ర వాహనం యాక్సిడెంట్ కి గురై ఇద్దరు చనిపోయారు వేరేవారు ఘటనలలో పదుల సంఖ్యలో ప్రమాదాల గురయ్యారు రైతులు గతంలో కల్లాలు ఏర్పాటు చేసుకొని వారి పని చేసుకునేవారు ఇప్పుడు మాత్రం ఏకంగా రోడ్డు మీదనే ఆరబోస్తున్నారు సంబంధిత పోలీసులు హెచ్చరించిన పెడచెవిన పెడుతున్నారు దేశానికి అన్నం పెట్టే రైతన్న ఈ విషయం ఒక్కసారి ఆలోచన చేయాలి.

## ప్రేమ పేరుతో మోసం... చివరికి సస్పెండ్

గుంటూరు, మే 24, (వాయిస్ టుడే): ప్రేమ పేరుతో ఓ ఎస్సై యువతిని మోసం చేసిన ఘటన గుంటూరులో చోటు చేసుకుంది. మోసపోయిన యువతి ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసిన పోలీసులు దీనిపై దర్యాప్తు చేస్తున్నారు. ఎస్సైపై కేసు నమోదు చేయడమే కాకుండా సస్పెండ్ చేశారు ఉన్నతాధికారులు.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా రెంటచింతల మండలం తమ్మకోట గ్రామానికి చెందిన షకీనా బీఎస్సీ నర్సింగ్ చదివింది. గుంటూరు నగరానికి ఉద్యోగం కోసం వచ్చింది. నగరంలోని పట్టాభిపురంలోని ప్రైవేటు అసుపత్రిలో స్టాఫ్ నర్స్ గా ఉద్యోగం చేస్తోంది. నగరపాలెం పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా పని చేస్తున్న కుంచాల రవితేజకు షకీనాతో పరిచయం ఏర్పడింది. తాను నగరంపాలెం ఎస్సైగా పని చేస్తున్నానని ఆయన పరిచయం పెంచుకున్నాడు. ఆ తర్వాత ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు. ఆ తర్వాత ఇద్దరు సినిమాలకు, పార్కులకు, షాపింగ్ మాళ్ల వెంబడి తిరిగారు. పెళ్లి చేసుకుంటానని కూడా నమ్మబలికాడు. నగరంపాలెంలో ఉన్న తన రూముకు షకీనాను తీసుకెళ్తూ ఉండేవాడు. ఆ క్రమంలో ఇద్దరు మరింత దగ్గరయ్యారని బాధితురాలు, పోలీసులు తెలిపారు.తీరా పెళ్ళి విషయానికి వచ్చేసరికి మొహం తిప్పేశాడని షకీనా పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనను శారీరకంగా వాడుకొని పెళ్ళి చేసుకోమంటే బెదిరిస్తున్నాడంటూ పోలీసులకు చెప్పింది. పదే పదే పోలీసులకు చెప్పినా పట్టించుకోకపోవడంతో అతనిపై చర్యలు తీసుకోకపోవడంతో గుంటూరు ఎస్పీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసింది.ఆ తర్వాత మహిళా సంఘాలతో వచ్చి యువతి షకీనా నగరంపాలెం పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగింది. దీంతో నగరపాలెం పోలీసులు బాధితురాలు షకీనా దగ్గర నుంచి ఫిర్యాదు తీసుకుని ఎస్సీ అట్రాసిటీ, రేప్, కేసు నమోదు చేశారు. అనంతరం ఎస్సైను సస్పెండ్ చేశారు. గతంలో షకీనాకు మరో వ్యక్తితో సంబంధం ఉందని పోలీసులు గుర్తించారు. ప్రసన్న కుమార్ రెడ్డి అనే వ్యక్తి తనను శారీరకంగా వాడుకొని మోసం చేశాడని పట్టాభిపురంలో షకీనా ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత ఆ యువకుడితో రాజీ చేసుకుంది. ప్రస్తుతం పోలీసులు ఎస్సై ను అరెస్టు చేసేందుకు సిద్ధమైనట్లు తెలిసింది.?




## విశ్వభారతి హాస్పిటల్‌లో వద్ద ఇంకా హైడ్రామా

కర్నూలు, మే 24 (వాయిస్ టుడే): కర్నూలులోని విశ్వభారతి హాస్పిటల్‌లో వద్ద ఇంకా హైడ్రామా కొనసాగుతోంది. కడప ఎంపీ అవినాష్ రెడ్డి ఇప్పటికీ ఆసుపత్రిలోనే ఉన్నారు. తల్లి లక్ష్మమ్మ అనారోగ్యం కారణంగా ఈ నెల 19 నుంచి అవినాష్ రెడ్డి ఆసుపత్రిలో ఉంటున్నారు. లక్ష్మమ్మ ఆరోగ్యం ఆందోళనకరంగా ఉండటంతో వైద్యసేవలను దగ్గరుండి పరిశీలిస్తున్నారు. దీంతో మే 19 నుంచి 22 వరకు సీబీఐ విచారణకు అవినాశ్ హాజరుకాలేదు. ఆయనకు సంఘీభావంగా భారీ సంఖ్యలో వైఎస్ఆర్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు ఆసుపత్రికి చేరుకున్నారు. ఆసుపత్రి ముందే బైఠాయించి నిరసనలు తెలిపారు.ఐతే తాము ఆసుపత్రి ఎదుట బైఠాయించింది సీబీఐకి వ్యతిరేకంగా కాదని ప్లకార్డులతో వైసీపీ నేతలు ప్రదర్శనలు చేశారు. గత ప్రభుత్వం సీబీఐని రాష్ట్రంలో నిషేధించిందని, తమ ప్రభుత్వం సీబీఐని ఆహ్వానించిందని వైసీపీ నేతలు గుర్తు చేశారు. అవినాష్ రెడ్డి పరిస్థితిని సీబీఐ మానవీయ కోణంలో చూడాలని నేతలు విజ్ఞప్తి చేశారు. దీంతో మంగళవారం కూడా ఆసుపత్రి వద్ద హైటెన్షన్ కొనసాగింది. మరోవైపు అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పై తెలంగాణ హైకోర్టులో మే 25న విచారణ జరగనుంది. అక్కడ తేలేవరకు అరెస్టు చేయకుండా ఉత్తర్వులు ఇవ్వలేమని సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది.

# బోడుప్పల్ అభయ ఆసుపత్రిలో అడ్వకేట్ యుగంధర్‌ను పరామర్శించిన వైఎస్ షర్మిల

బొడుప్పల్, మే 25 ( వాయిస్ టుడే): అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న షర్మిల గారు వైఎస్ షర్మిల YSR తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే అక్రమాలను ప్రశ్నిస్తే దాడులు చేస్తారా.? ఎమ్మెల్యే చేస్తున్న ఇసుక దందా చేస్తున్నారని,డబుల్ బెడ్ రూం ఇళ్లలు ఇవ్వలేదని ప్రశ్నిస్తే కొడతారా దళిత బందు అక్రమాలు ఆధారాలతో నిరూపిస్తే సర్కార్ ఇచ్చిన బహుమతి దాడి చేయడం ప్రజల సమస్యల గురించి కొట్లాడుతుంటే కేసీఅర్ ఇచ్చిన బహుమతి ఇది నా దళితబిడ్డ మీద దాడులు జరిగితే పోలీసులు కేసు కూడా నమోదు చేసుకోలేదు. బంగారు తెలంగాణ లో ప్రజల కోసం కొట్లాడితే ఇచ్చే బహుమతి అందుకే తెలంగాణ లో తాలిబాన్ రాజ్యం నడుస్తుంది ఆఫ్గన్ పరిపాలన ఇక్కడ నడుస్తుంది కేసీఅర్ తాలిబన్ల నాయకుడు దళితులకు తెలంగాణ లో గౌరవం లేదు దళితులపై అనునిత్యం దాడులు జరుగుతున్నాయి దళితులు సర్వం మోసపోయారు. దళితులను పురుగుల్లా చూస్తున్నారు దళితులను ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారు దళితులకు పెట్టిన ప్రతి పథకం మోసమే దళిత బందు ఒక మోసం. మూడు ఎకరాల భూమి అని మోసం చేశాడు దళిత ముఖ్యమంత్రి అని మోసం..కనీసం ఉప ముఖ్యమంత్రి కూడా లేదు కేసీఅర్ దళిత ద్రోహి దళిత బందు కాదు.కేసీఅర్ %ఎశ్రీఖ% ల బందు ఎమ్మెల్యేల కోసం పెట్టిన బందు పోలీసులను సైతం ప్రైవేట్ సైన్యం లా వాడుకుంటున్నారు పోలీసులను పనోల్లు గా మార్చారు. ఇవ్వాళ తిరుమల గిరికి వెళ్దాం అనుకున్నాం అఖిలపక్షం అధ్వర్యంలో ధర్నా చెద్దం అనుకున్నాం మా ధర్నాకు అనుమతి నిరాకరించారు తిరుమల గిరి మొత్తం ఖర్ఫ్యు పెట్టారు స్థానిక నాయకులను సైతం హౌజ్ అరెస్ట్ చేశాం ప్రజల పక్షాన నిలబడితే నేరమా..? ప్రజల పక్షాన పోరాడితే ఎందుకు భయం బంగారు తెలంగాణ లో ప్రజల పక్షాన నిలబడటం ఘోరమా దళిత బిడ్డలను పోలీస్ స్టేషన్ లో పెట్టీ చంపుతున్నారు ప్రతిపక్షాలు అడుగు పెట్టాలంటే స్వేచ్ఛ లేదు మీడియా స్వేచ్ఛగా వార్తలు రాసే పరిస్థితి లేదు. పోరాటం చేయాలి అంటే స్వేచ్ఛ లేదు అందరి మీద కేసులు..పోలీసులతో దాడులు పోలీసుల దగ్గరకు పోదాం అంటే కేసులు ప్రశ్నిస్తే జైల్లో పెడుతున్నారు. కేసీఅర్ ఇంటి పని వాళ్లలా వాడుకుంటున్నారు దళిత బందు మీద జరుగుతున్న అక్రమాల మీద ప్రతి ఒక్కరూ మాట్లాడుతున్నారు. స్వయంగా కేసీఅర్ సైతం ఎమ్మెల్యే అవినీతి చిట్టా ఉందని చెప్తున్నార ఎమ్మెల్యేలు అవినీతి పరులు అని కేసీఅర్ ఒప్పుకున్నారు. అవినీతి జరుగుతుంది అని స్వయంగా ఒప్పుకున్నారు. 30 నుంచి 40 శాతం కమీషన్ తిన్నారు అని చెప్పారు. ఇంత పెద్ద మొత్తం అవినీతి జరిగితే కేసీఅర్ తీసుకున్న చర్యలు ఎంటి..? రాష్ట్రంలో 18.70 లక్షల దళిత కుటుంబాలు ఉన్నాయి దళిత బందు ఇచ్చింది



కేవలం 36 వేల కుటుంబాలకు ఇచ్చారు ఇందులో 3600 కోట్లు ఇచ్చారు. సగానికి సగం ఎమ్మెల్యేలు అవినీతి చేశారు అంటే 18 వందల కోట్లు ఎమ్మెల్యేలు తిన్నారు ఇంత పెద్ద మొత్తంలో అవినీతి జరిగితే ఎందుకు చర్యలు తీసుకోలేదు %ఎతీం% ఎమ్మెల్యేలు ఇంత పెద్ద మొత్తం తింటే ఎందుకు పట్టింపు లేదు రాష్ట్రంలో మొత్తం దళిత బందు ఇవ్వాలి అంటే 2 లక్షల కోట్లు కావాలి ఇందులో 75 వేల కోట్లు ఎమ్మెల్యే లు తినేలా ప్లాన్ చేస్తున్నారు

ఎమ్మెల్యేల మీద చర్యలు తీసుకోవాలి అంటే కేసీఅర్ కి భయం మేము తిన్నది గోరంత...కేసీఅర్ తిన్నది కొండంత అంటారని భయమా..దళిత బందు తీగ లాగితే ..ప్రగతి భవన్ డొంక కదులుతుంది అని భయమా.. కేసీఅర్ కొడుకు రియల్ ఎస్టేట్,బిడ్డ లిక్కర్ మాఫియా గురించి అడుగుతారు అని భయం అందుకే ఎమ్మెల్యే ల అవినీతి గురించి మాట్లాడటం లేదు నాది ఆంధ్ర అయితే..మరి సోనియా గాంధీ ఎక్కడ..సోనియా గాంధీ ఇటలీ కదా ఒక ప్రాంతాన్ని వదిలేసి.. సొంత వాళ్ళను కాదు అనుకొని... ఒక మహిళ పెళ్లి చేసుకున్నందుకు ..బిడ్డలను కానీ తనని తానే అంకితం చేస్తుంది మహిళ ఇది మన దేశ సంస్కృతి ,గొప్పదనం

ఇంత గొప్ప సంస్కృతిని అర్థం చేసుకోవాలి అనుకుంటే సంస్కారం ఉండాలి ఇంతటి సంస్కారం రేవంత్ రెడ్డికి లేదు నాకు చీర, సారే పెడతాడట.కానీ ఇక్కడ రాజకీయాలు చేయొద్దట ఈ లెక్కన సోనియా గాంధీకి రేవంత్ రెడ్డికి చీర, సారే పెడతాం ..రాజకీయాలు చేయొద్దు అని చెప్పే దమ్ముందా..? రేవంత్ రెడ్డి అభద్రతగా ఫీల్ అవుతున్నారు నా వల్ల తన ఉనికి ఎక్కడ పోతుందో అని భయం అందుకే రేవంత్ రెడ్డి ఇలా మాట్లాడుతున్నాడు తెలంగాణ లో ఉన్న ఏకైక ప్రాంతీయ పార్టీ %ూా=ూా% తెలంగాణ అనే పదం ఉన్న పార్టీ %ూా=ూా% ప్రజా సమస్యల గురించి మాట్లాడుతున్న ఏకైక పార్టీ %ూా=ూా% జై తెలంగాణ అనే దమ్ము ఉన్నది వైఎస్ షర్మిలకు మాత్రమే జై తెలంగాణ అనే పదం రేవంత్ రెడ్డికి, కేసీఅర్ కి ,మోడీకి ,సోనియా కు అనే హక్కు లేదు కె సి ఆర్ అల్లుడు కూడా ఆంధ్రా అట ముందు ఆ సంగతి ఏంటో చూడు రేవంత్ రెడ్డి అని ఘాటుగా స్పందించారు.



జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి ఎలాంటి నిబంధనలు లేకుండా తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గారిని కలసి వినతి పత్రం అందజేసిన డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, PACS బ్యాంకు వైస్ చైర్మన్ బాలకృష్ణ గౌడ్, కోర్ కమిటీ అధ్యక్షుడు మన్నె రాజేశ్వర్, ఎస్ టి సి ఎల్ నాయకుడు రాజేందర్ నాయక్, మహమ్మద్ అన్వర్ బేగ్ , వరిగంటి సాయినాథ్ గౌడ్, మహమ్మద్ రహీం అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు శ్రేణులు పాల్గొన్నారు.

- భువనగిరి (వాయిస్ టుడే )

## హరీశ్ పేరుతో డబ్బు వసూళ్లకు స్కెచ్

### పారిశ్రామికవేత్తల దగ్గరికి వెళ్లి విరాళాల వసూలు

### ఇద్దరి ప్లాన్.. ఆదిలోనే ఆట కట్టించిన పోలీసులు

హైదరాబాద్ సిటీ, మే 24: మంత్రి హరీశ్‌రావు పేరు మీదుగా 'హరీశ్ అన్న సేవాసమితి' అని రశీదు పుస్తకాలు ముద్రించి, బిల్డర్స్, పారిశ్రామిక వేత్తల నుంచి భారీగా డబ్బుల వసూలు చేయడానికి పథకం వేసిన ఇద్దరు కేటుగాళ్ల ఆటకట్టించారు నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు. బహదూర్‌పల్లి దుండిగల్‌కు చెందిన పేరాల వెంకటేశ్, గండిమైసమ్మకు చెందిన గడ్డమీది రాజేశ్‌కుమార్ స్నేహితులు. ఇద్దరూ మంత్రి హరీశ్‌రావు వద్దకు తరచూ వెళ్లేవారు. ఆయనతో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంత్రి వద్దకు వచ్చే బిల్డర్లు, వ్యాపారవేత్తలు వీరిని గుర్తుపడతారు. ఈ నేపథ్యంలో మంత్రి పేరును అడ్డం పెట్టుకొని డబ్బులు సంపాదించాలని వెంకట్, రాజేశ్ స్కెచ్ వేశారు. ఇద్దరు కలిసి 'హరీష్ అన్న సేవా సమితి' పేరుతో 2016లో ఒక సంస్థను రిజిస్ట్రేషన్ (1963/2016) చేయించారు. నల్గొండ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుండాల మల్లేశ్ గౌడ్‌ను సమితికి అధ్యక్షునిగా పెట్టారు. ఈ విషయం ఇప్పటివరకు మల్లేశ్‌కు కూడా తెలియదు. 'హరీష్ అన్న సేవా సమితి' పేరుతో రశీదు బుక్‌ను ప్రింట్ చేయించారు. మొదటి దాతగా హరీష్‌రావు పేరును, తర్వాత బీఆర్ఎస్ మంత్రులు, నేతలు, కార్యకర్తల పేర్లు ముద్రించారు. పారిశ్రామిక వేత్తలు, బిల్డర్ల వద్దకు వెళ్లి ఆ రశీదులను చూపించి డొనేషన్ల పేరుతో భారీగా డబ్బులు వసూల్ చేయడానికి ప్లాన్ చేశారు. అయితే, ఈ విషయమై నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దాంతో డీసీపీ రాధాకిషన్, పంజాగుట్ట ఏసీపీ మోహన్‌కుమార్ నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి రంగంలోకి దిగారు. పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ హరిశ్చంద్రారెడ్డితో కలిసి నిందితులిద్దరినీ పట్టుకున్నారు.

# ధరణితో కొంప ముంచారు

**హైదరాబాద్, మే 24, (వాయిస్ టుడే):** తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవిని ఇస్తారని కొంతకాలంగా జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఎన్నికలు దగ్గరలో ఉన్నందున రాష్ట్ర నాయకత్వంలో ఎలాంటి మార్పులు ఉండబోవన్నారు. రాష్ట్ర అధ్యక్షుడి మార్పు ఉందంటూ జరుగుతున్న ప్రచారం అంతా ఉత్తదేన్నారు. తనను ఎలా ఉపయోగించుకోవాలో అన్నది బీజేపీ హైకమాండ్ ఇష్టమని ఆయన చెప్పుకొచ్చారు. హైదరాబాద్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసీఆర్ ప్రభుత్వంపై ఈటల రాజేంద్ర తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి రైతుల కొంపలు ముంచింది. ధరణి సమస్యల వల్ల రైతులు ఆగం అవుతున్నారు. ధరణిలో 18లక్షల మంది దరఖాస్తులు పెట్టుకున్నారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ పేదలకు సెంటు భూమి ఇవ్వాలేదు. రింగ్ రోడ్ చుట్టుపక్కల ఉన్న దళిత రైతుల 5800 ఎకరాల భూమిని ఆక్రమించుకున్నారు. ఎకరాకు 300 గజాలు ఇచ్చి పేదల భూములను లాక్కున్నారు. కోర్టులకు పోలేక రైతులు బ్రోకర్లకు భూములు అమ్ముకునే పరిస్థితులు తెలంగాణలో ఉన్నాయని ఈటల అన్నారు. ఎల్లమ్మ బండ భూములు, మియాపూర్ భూముల స్కాం ఎందుకు భయట పెడతలేదు కేసీఆర్ అంటూ ఈటల



ప్రశ్నించారు. 111 జీవోలో ఉన్న భూములు ఆంధ్ర వ్యాపారులు కొల్లగొడుతున్నారని చెప్పారని.. కానీ.. ఇప్పుడు హైదరాబాద్ అభివృద్ధి మాటున రైతుల పొట్టగొడుతూ 111 జీవోను కేసీఆర్ రద్దు చేశాడరని మండిపడ్డారు. 1908 %--% 1927 మధ్య కాలంలో రెండు జలాశయాలు నిర్మాణం జరిగింది. రెండు జలాశయాలతో సాగు, తాగు నీరు అందాయి. గొప్ప లక్ష్యంతో ఆనాడు నిజాం సర్కార్ జలాశయాలను నిర్మించింది. కేసీఆర్ మేధస్సుతో నిర్మించిన కాళేశ్వరం మోటర్లు మునిగిపోయే పరిస్థితి ఎందుకు వచ్చిందని ఈటల ప్రశ్నించారు. 111 జీవో రద్దుతో రియల్ ఎస్టేట్ మాఫియా పెరిగిపోయే ప్రమాదం ఉంది. 1.32 లక్షల ఎకరాల్లో 18వేల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయి. అభివృద్ధి చాటున పర్యావరణ విధ్వంసం చేస్తారా కేసీఆర్ అంటూ ఈటల ప్రశ్నించారు. మీ తీరుతో హైదరబాద్ కాంక్రీట్ జంగిల్ కాబోతోంది. వరదలు వస్తె పడవలేసుకుని తిరిగే పరిస్థితులు ఉన్నాయి. వెంటనే 111జీవో రద్దును విరమించుకోవాలి. వరదలకు అస్కారం లేకుండా జంట జలాశయాలకు విఘాతం కలగకుండా రైతులకు మేలు చేసే విధంగా పాలన ఉండాలని ఈటల కేసీఆర్ కు సూచించారు. తెలంగాణ సొమ్ముతో కేసీఆర్ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ సొమ్ముతోనే కేసీఆర్ మహారాష్ట్రలో రాజకీయాలు చేస్తున్నాడంటూ ఈటల ఆరోపించారు. ప్రజల సొమ్ముతో నిర్మించిన సచివాలయంలో ప్రతినిధులకు స్థానం లేదు, మీడియాకు స్థానం లేదు. ఇది ప్రజాస్వామ్యమా లేక రాజరిక వ్యవస్థనా కేసీఆర్ అంటూ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.